ప్రజాజ్యోతి
ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ
వరంగల్
శుక్రవారం 6-2-2026 పేజీలు : 10

వరంగల్ ఫిబ్రవరి 5

మున్సిపాలిటీల్లో అభ్యర్థుల ప్రచారం జోరుగా సాగుతోంది. ప్రధాన పార్టీల అభ్యర్థుల మధ్య తీవ్ర పోటీ నెలకొంది. ప్రతీ వార్డులో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్‌లు నువ్వా....నేనా..? అనే తరహాలో తలపడుతున్నాయి. కొన్ని వార్డుల్లో ఈ మూడు పార్టీల మధ్యలోకి స్వతంత్రులు, ఇతర పార్టీలు దూసుకువస్తున్నాయి. ఎలాగైనా తమ అభ్యర్థులను గెలిపించాలని అధిష్ఠానాలు ఆదేశాలు జారీ చేయడంతో మూడు ప్రధాన పార్టీల సీనియర్లు వార్డుల బాట పట్టారు. బీఫామ్‌లు అందని పలువురు నేతలు రెబల్స్‌గా పోటీలో ఉండడంతో వారికి సైతం మద్దతు పలుకుతున్నట్లు రాజకీయ వర్గాలు చర్చించుకుంటున్నాయి. ప్రధాన పార్టీలు ప్రచారంపై దృష్టి సారించడంతో పాటు పార్టీలో చేరికలు, ఇతర రాజకీయ పావులను కదుపుతుండడంతో రోజురోజుకు రాజకీయం ప్రాధాన్యతను సంతరించుకుంటోంది. గెలుపు కోసం బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీల అభ్యర్థులు ప్రచారంలో పోటాపోటీగా ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్ అభివృద్ధి చేయలేదని బీజేపీ, బీజేపీ అభివృద్ధి చేయలేదని కాంగ్రెస్, గత 10 సంవత్సరాలలో మేమే అభివృద్ధి చేశామని బీఆర్ఎస్‌లు ప్రచారం ముమ్మరం చేశాయి.

# ప్రచార హోరు

- ప్రచారంలో దూసుకుపోతున్న బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ అభ్యర్థులు
- తలనొప్పిగా మారుతున్న స్వతంత్ర అభ్యర్థులు
- గెలుపు అవకాశాలను దెబ్బతీసే అవకాశం
- 13న తేలనున్న అభ్యర్థుల భవితవ్యం




## దేవాదుల జలాలతో నల్లబెల్లి పరవళ్లు

- మూడుచెక్కలపల్లి లింక్ కెనాల్ నుంచి సాగునీటి విడుదల - 5 వేల ఎకరాలకు లబ్ధి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి వెల్లడి




నల్లబెల్లి, ఫిబ్రవరి 5(ప్రజాజ్యోతి): నల్లబెల్లి మండలంలోని చెరువులకు జలకళ సంతరించుకోనుంది. దేవాదుల ఎత్తిపోతల పథకం ద్వారా మండల పరిధిలోని చెరువులను నింపేందుకు మూడుచెక్కలపల్లి లింక్ మెయిన్ కెనాల్ నుంచి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గురువారం నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రబీ సీజన్‌లో సాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

మిగతా 4లో...

## బిఆర్ఎస్ గెలుపు పక్కా

ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్, చల్లా



8 లో..

# నేల మన సంపద మెరుగైన పంట ల దిగుబడి స్థిరమైన వ్యవసాయమే లక్ష్యం

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 05 (ప్రజాజ్యోతి) :** నేల మన సంపద దాన్ని కాపాడుకుంటేనే మన భవిష్యత్తు భద్రత అని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. భూమి ఆరోగ్యం పరిరక్షణ, పంట దిగుబడుల పెంపు, భవిష్యత్ తరాలకు సారవంతమైన నేలను అందించాలనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర మోడల్ స్కూల్, ఘనపూర్ స్టేషన్, మండలంలో గురువారం స్కూల్ సాయిల్ హెల్త్ ప్రోగ్రామ్‌ను జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ నేల ఆరోగ్య పరిరక్షణ మీద అవగాహన కలిగి ఉండాలన్నారు. భూమి మనకు ఇచ్చిన అపారమైన వనరులలో నేల అత్యంత ముఖ్యమైనదని, నేల సారాన్ని కాపాడినప్పుడే వ్యవసాయం సుస్థిరంగా కొనసాగుతుందని పేర్కొన్నారు. అధికంగా రసాయనిక ఎరువులు, పురుగుమందులు వినియోగించడం వల్ల నేల కాలుష్యం పెరిగి, నేలలోని సహజ సూక్ష్మజీవులు నశిస్తున్నాయని తెలిపారు. నేల సార పరీక్ష చేయించుకోవడం ద్వారా అవసరమైన పోషకాలను మాత్రమే వినియోగించవచ్చని, దీని వల్ల పంట దిగుబడులు పెరగడమే కాకుండా నేల కాలుష్యం కూడా తగ్గుతుందని విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు తమ పొలాల నుండి లేదా పరిసర రైతుల పొలాల నుండి నేల నమూనాలను సేకరించాలని, అలాగే ఈ అంశాన్ని తమ తల్లిదండ్రులకు వివరించి అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ప్రతి రైతు తప్పనిసరిగా నేల పరీక్ష చేయించుకొని, సిఫారసుల ప్రకారం ఎరువుల వినియోగం చేసేలా విద్యార్థులు తమ పరిసరాల రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. భూ సార పరిరక్షణ అలాగే వివిధ రకాల నేలల గురించి విద్యార్థులకు ఉన్న అవగాహనను కలెక్టర్ పరీక్షించారు అదే విధంగా దిక్సూచి కార్యక్రమం ఎలా అమలు అవుతుంది, పిల్లలకు అందించే ఐరన్ టాబ్లెట్స్ గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం వ్యవసాయ శాఖ విస్తరణ అధికారులు వివరించిన నేల నమూనా సేకరణ విధానాన్ని జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. నేల సంరక్షణపై వ్యవసాయ శాఖ సూచనలు వ్యవసాయ శాఖ అధికారులు విద్యార్థులకు విస్తృతంగా అవగాహన కల్పించారు. విద్యార్థుల నమోదు, డిజిటల్ శిక్షణ, ఈ స్కూల్ సాయిల్ హెల్త్ ప్రోగ్రామ్‌లో భాగంగా 50 మంది విద్యార్థులను స్కూల్ ఎస్.హెచ్.సి లాగిన్‌లో నమోదు చేశారు. ఈ విద్యార్థులు తమ పొలాల నుండి లేదా సమీప పొలాల నుండి నేల నమూనాలను సేకరించనున్నారు. నేల నమూనా సేకరణలో పాటించాల్సిన డుఅండ్ డోంట్స్ ను వివరంగా తెలియజేశారు. సేకరించిన నమూనాలను సాతి యాప్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసే విధానంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ నిర్వహించారు. ఈ స్కూల్ సాయిల్ హెల్త్ ప్రోగ్రామ్ ద్వారా విద్యార్థులను నేల ఆరోగ్య అవగాహన దూతలుగా తీర్చిదిద్దుతూ, వారి ద్వారా రైతు కుటుంబాల్లో శాస్త్రీయ నేల నిర్వహణ పద్ధతులపై అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అంబికా సోని, ఆర్డీవో ఘనపూర్ వెంకన్న , తహశీల్దార్ ఘనపూర్ వెంకటేశ్వర్లు, మండల వ్యవసాయ అధికారి చంద్రన్ కుమార్, తెలంగాణ రాష్ట్ర మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ వేణు గోపాల్ రెడ్డి, సహాయ వ్యవసాయ సంచాలకులు వసంత,సుగుణ, వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రతిభ, అనిత పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులతో సమీక్ష



**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 05(ప్రజాజ్యోతి):** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు అధ్యక్షతన గురువారం డీఎం అండ్ హెచ్ఓ సమావేశపు మందిరంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశంలో డాక్టర్ బి సాంబశివరావు మాట్లాడుతూ జిల్లాలో జాతీయ ఆరోగ్య కార్యక్రమాల సూచికలను ప్రభుత్వము నిర్దేశించిన ప్రకారము సేవలందించి ఆన్లైన్లో నమోదు చేయాలని అన్నారు. ఆశా కార్యకర్త నుండి వైద్యాధికారి వరకు సమన్వయముతో పనిచేసి ఫలితాలు రాబట్టాలని, ఎవరైనా సమయపాలనను పాటించకుంటే వారిపై పై అధికారులకు నివేదికలు పంపించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. నర్సంపేట డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ ప్రకాష్ మాట్లాడుతూ జిల్లాలో వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం విజయవంతంగా నిర్వహించాలని కోరారు. త్వరలో క్యాన్సర్ వ్యాధి రాకుండా 15 సంవత్సరాల లోపు పిల్లలకు ఇవ్వవలసిన వ్యాక్సినేషన్ ప్రారంభిస్తామని తెలిపినారు. అలాగే వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న సిబ్బందికి హెపటైటిస్ బి వ్యాక్సినేషన్ ఇవ్వడానికి వెంటనే ప్రారంభించాలని కోరినారు. సంక్రమిత అసంక్రమిత వ్యాధుల నివారణ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సయ్యద్ ఇష్రార్ అహ్మద్ మాట్లాడుతూ జిల్లాలో 30 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరిని స్క్రీనింగ్ చేసి వారిలో ఉన్న అసంక్రమిత వ్యాధులను గుర్తించి తగిన పరీక్షలు చేసి చికిత్సలు అందించి ఆన్లైన్లో నమోదు చేయాలని కోరినారు. వైద్యాధికారులు వారికి సంబంధించిన సిబ్బంది నీ ప్రోత్సహించి టార్గెట్ ను మార్చి 31 వరకు పూర్తి చేయాలని తెలిపినారు. మాత శిశు సంరక్షణ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ప్రసన్నలక్ష్మి మాట్లాడుతూ జిల్లాలో ప్రతి గర్భిణీ స్త్రీని నమోదు చేసి వారికి అందించవలసిన సేవలు అందించి మాతా శిశు మరణాలు లేకుండా చూడాలని కోరినారు. జిల్లాలో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు జరగకుండా గర్భవతి పేరు నమోదు చేసుకున్న వెంటనే వారు ప్రసవించే వరకు అందించవలసిన సేవలను గుర్తించి సేవలందించాలని అలాగే ఎవరు కూడా గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చేయకుండా అవగాహన కల్పించాలని అలాగే ప్రోత్సహించిన వారికి గర్భస్థ లింగ నిర్ధారణ చేసిన వారికి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపినారు. క్షయ వ్యాధి నివారణ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సరిత మాట్లాడుతూ జిల్లాలో క్షయవ్యాధి లక్షణాలతో బాధపడుతున్న వారిని ప్రతి ఒక్కరిని గుర్తించి పరీక్షలు నిర్వహించి తగిన చికిత్సలు అందించి క్షయ వ్యాధి లేకుండా జిల్లాను ముందు వరుసలో ఉంచడానికి ప్రయత్నం చేయాలని కోరినారు. డబ్ల్యూహెచ్ఓ కన్సల్టెంట్ ఎస్ సి డి డాక్టర్ సత్యేంద్రనాథ్, టిబి కన్సల్టెంట్ డాక్టర్ బ్లెస్సి, ఇమ్యునైజేషన్ కన్సల్టెంట్ శ్రీ డేవిడ్ దామెర వారి వారి ప్రోగ్రాముల పైన ప్రజెంటేషన్ చేసి తగిన సూచనలు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, పల్లె దావకాన డాక్టర్లు, డిప్యూటీ డెమో అనిల్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులను ప్రారంభించిన గ్రామ సర్పంచ్ భూక్య బుజ్జి సురేష్



**చెన్నారావుపేట ఫిబ్రవరి 5 (ప్రజా జ్యోతి):** చెన్నారావుపేట మండలం అక్కల్ చెడ గ్రామం హోరియా నాయక్ తండా శివారులో గల ఇస్లావత్ స్వామి -మొట్ల కుంట వరకు గల కాలువలను ఉపాధి హామీలో భాగంగా గ్రామ సర్పంచ్ భూక్య బుజ్జి-సురేష్ ప్రారంభించారు..ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి తిప్పని చేరాలు గ్రామ ఉప సర్పంచ్ కక్కెర్ల రజిత వార్డు సభ్యులు తూటి రాణి చిన్న శ్రీను బాధవత్ సురేష్ భూక్య నవీన్ కోరే మల్లయ్య టిపి సురేందర్ మహిళలు గంట శశిరేఖ కోరె ప్రమీల బోనగల రజిత కోరె మహేశ్వరి కాటి కవిత గుమలాపురం చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి క్రీడా పోటీలకు బిర్లా ఓపెన్ మైండ్స్ స్కూల్ విద్యార్థిని ఎంపిక

**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 05(ప్రజాజ్యోతి):** నగరంలోని రంగశాయిపేట శివారు లో గల బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ కు చెందిన విద్యార్థులు గురువారం హైదరాబాద్ నాంపల్లి లోని ఎల్.బి. స్టేడియంలో జరిగిన త్రోబాల్ నేషనల్ ట్రయల్ సెలెక్షన్స్ లో పాల్గొన్నారు. ఈ సెలెక్షన్స్‌లో వివిధ పాఠశాలల నుండి మొత్తం 100 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ కు చెందిన గ్రేడ్ లెవన్ విద్యార్థిని బి. మనస్వి త్రోబాల్ నేషనల్స్‌కు ఎంపికయ్యింది. ఇట్టి త్రోబాల్ నేషనల్ ఛాంపియన్‌షిప్‌లు తిరుపతిలోమార్చి 13 నుండి 15వ తేదీ వరకు నిర్వహించబడనున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ ఎన్. వెంకటేశ్వర రావు విద్యార్థిని మనస్వి నిని, ప్రిన్సిపల్ జయప్రకాశ్ మరియు కోచ్ ప్రశాంత్ లను అభినందించారు. మేడారం జాతరలో మైనర్ బాలికపై గ్యాంగ్ రేప్ జరగలేదు.



# ప్రాథమికంగా నిర్ధారించిన జాతీయ మహిళా కమిషన్ ఎంక్వయిరీ కమిటీ

**ఏటూర్ నాగారం ఫిబ్రవరి 05 ప్రజా జ్యోతి :** మేడారం జాతరలో మైనర్ బాలికపై గ్యాంగ్ రేప్ ఆరోపణలపై స్పందించి ఎంక్వయిరీ కమిటీని ఏర్పాటు చేసిన జాతీయ మహిళా కమిషన్.మహిళా కమిషన్ సభ్యురాలు డెలినా, కంచన్ కట్టర్ ఆధ్వర్యంలో విచారణ కమిటీ.మధ్యాహ్నం ములుగు జిల్లాకు చేరుకున్న బృందం.ములుగు కలెక్టరేట్ లో కలెక్టర్ దివాకర, ఎస్పీ రామ్ నాథ్ కేకన్ తో భేటీ.అనంతరం మేడారం జాతర పరిసరాలలో గ్యాంగ్ రేప్ జరిగిందని భావిస్తున్న ప్రాంతం పరిశీలన. చేశారు.జాతరలో ఎలాంటి గ్యాంగ్ రేప్ ఘటన జరగలేదని ప్రాథమికంగా నిర్ధారణపోలీసుల నుండి లిఖిత పూర్వక రిపోర్ట్ వచ్చాక జాతీయ మహిళా కమిషన్ కు ఫైనల్ నివేదిక అందించనున్న ఎంక్వయిరీ బృందం.



# కోటగుళ్ళ శివరాత్రి మహోత్సవాలకు సహాయ సహకారాలు అందజేస్తాం

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**క్యాంపు కార్యాలయంలో శివరాత్రి మహోత్సవ గోడపత్రిక ఆవిష్కరణ**

**గణపురం ప్రజాజ్యోతి ఫిబ్రవరి05ఐ** ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో ఈనెల 15 ఆదివారం నిర్వహించే శివరాత్రి మహోత్సవాలకు తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న కార్యక్రమ గోడపత్రికను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15, 16 ,17 తేదీల్లో నిర్వహించే కార్యక్రమాలకు తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామని ఈ సందర్భంగా అన్నారు. అనంతరం ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని శాలువాలు పూలమాలతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయితే ప్రకాష్ రెడ్డి , గణపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్, కోట గుళ్ళ పరిరక్షణ కమిటీ



గౌరవ అధ్యక్షులు మామిండ్ల మల్లికార్జున్ గౌడ్, చెల్పూర్ సొసైటీ చైర్మన్ గండ్ర సత్యనారాయణరెడ్డి, రాజ్ కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రేపాక రాజేందర్, మాజీ వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్, గాంధీనగర్ సర్పంచ్ ఇంజపెల్లి శ్రీనివాస్, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి చోటెమియా, లింగంపల్లి వేణుగోపాలరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ మ్యాపింగ్, ఎస్సీ స్కాలర్షిప్, మున్సిపల్ ఎలక్షన్స్ పై అధికారులతో కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సమీక్ష

**జనగామ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 05 (ప్రజాజ్యోతి) :** ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియ, ఎస్సీ స్కాలర్షిప్, మున్సిపల్ ఎలక్షన్స్ పై సంబంధిత అధికారులతో కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ గురువారం గూగుల్ మీటింగ్ ద్వారా సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని, బీఎల్వోలు ఆయా పోలింగ్ కేంద్రాల వారీగా క్షేత్రస్థాయిలో ఇంటింటికి వెళ్లి ఎస్ఐఆర్ మ్యాపింగ్ వేగవంతంగా చేసేవిధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు కలెక్టర్ తెలియజేశారు. ఎలాంటి పొరపాట్లు లేకుండా డూప్లికెట్ ఓటర్లు లేకుండా చూడాలన్నారు. ఎస్సీ స్కాలర్షిప్ పెండింగ్ లను త్వరగా క్లియర్ చేయాలని, విద్యార్థులకు కావలిసిన సర్టిఫికెట్ లను తహసీల్దార్ లు, ఎంపీడీఓలు త్వరగా జారీ చేయాలన్నారు. అలాగే మీ సేవ



ద్వారా వచ్చిన దరఖాస్తులను కూడా వేగవంతం గా క్లియర్ చేయాలన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం లో భాగం గా మండలాల వారీగా ఉన్న లక్ష్యాలని సాధించాలన్నారు. జల్ శక్తి జన్ భగీదారి కార్యక్రమంలో భాగంగా భూగర్భ జల వనరుల పరిరక్షణ చర్యలను వెంటనే చేపట్టి క్షేత్ర స్థాయి లో పురోగతి కనపడాలన్నారు. మున్సిపల్ ఎన్నికలకు సంబందించిన అన్ని ఏర్పాట్లు పక్కాగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ గూగుల్ మీటింగ్ లో అదనపు కలెక్టర్ బెన్ షాలోమ్, ఆర్డీ వో లు, డిఎస్పిఓ విక్రమ్, డిఆర్డిఓ వసంత, తహసీల్దార్ లు, ఎంపీడీఓ లు పాల్గొన్నారు.

# న్యాయం ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండాలన్నదే రాజ్యాంగ ఆశయం

**- గ్రామ న్యాయ సంరక్షణ, మద్దతు కేంద్రాన్ని ప్రారంభించిన- వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి.నిర్మలా గీతాంబ**

**పర్వతగిరి, ఫిబ్రవరి 05 (ప్రజాజ్యోతి):** పర్వతగిరి మండలం పెద్ద తండా గ్రామంలో గ్రామ న్యాయ సంరక్షణ, మద్దతు కేంద్రం ను వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి.నిర్మలా గీతాంబ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ సమాజంలోని పేదలు, వెనుకబడిన వర్గాలకు సులభంగా అందుబాటులో ఉండే చట్టపరమైన సహాయాన్ని అందించడానికి, న్యాయం ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండాలన్న రాజ్యాంగ ఆశయాన్ని గ్రామస్థాయికి తీసుకురావడమే ఈ కేంద్రం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని తెలిపారు. భారత రాజ్యాంగం ప్రతి పౌరునికి సమాన న్యాయం కల్పించాలనే లక్ష్యంతో రూపొందించబడింది. కానీ చాలా సార్లు పేదలు, మహిళలు, వృద్ధులు, వికలాంగులు, కార్మికులు, ఎస్సీ, ఎస్టీ వర్గాల వారు న్యాయ వ్యవస్థకు దూరంగా ఉండిపోతున్నారు. ఈ పరిస్థితిని మార్చడానికే జాతీయ న్యాయ సేవల ప్రాధికార సంస్థ (నల్సా) దేశవ్యాప్తంగా అనేక ప్రజాహిత కార్యక్రమాలను అమలు చేస్తోంది అని తెలిపారు. ప్రజలతో న్యాయ వ్యవస్థ నేరుగా మాట్లాడటం, కోర్టులు ప్రజల వద్దకు రావడమే ఈ కార్యక్రమం యొక్క సారాంశం అని అన్నారు. న్యాయంపై ఉన్న భయం, అపోహలు తొలగించి, ప్రజలకు వారి హక్కులు, బాధ్యతలు తెలియజేయడమే న్యాయ సేవాధికార సంస్థల యొక్క లక్ష్యం అని తెలిపారు. ఈ గ్రామ న్యాయ సంరక్షణ మరియు మద్దతు కేంద్రం ద్వారా ఉచిత న్యాయ సహాయం




గురించి, కుటుంబ, భూ, కార్మిక, గృహ హింస, మహిళలు మరియు పిల్లల హక్కులపై మార్గదర్శకత్వం, లోక్ అదాలతలు, మధ్యవర్తిత్వం వంటి సులభ పరిష్కార మార్గాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై న్యాయ అవగాహన గ్రామస్థాయిలోనే అందించబడతాయి అని వివరించారు. ఈ కేంద్రం ద్వారా చిన్న సమస్యలు పెద్ద వివాదాలుగా మారకుండా ముందే పరిష్కారం పొందే అవకాశం లభిస్తుంది. కావున ప్రజలు, ఈ కేంద్రాన్ని పూర్తిగా వినియోగించుకోవాలని, తమ సమస్యలను భయపడకుండా తెలియజేయాలని సూచించారు. లీగల్ ఎయిడ్ క్లినిక్ను నిర్వహించే పారా లీగల్ వాలంటీర్ రవళిక ప్రతీ శనివారం ప్రజలకు న్యాయ సేవలను అందిస్తారని, న్యాయ సలహా మరియు నోటీసులు, ప్రత్యుత్తరాలు, దరఖాస్తులు, పిటిషన్లను రూపొందించడంలో సహాయం చేస్తారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.సాయికుమార్, పర్వతగిరి మండల తహసిల్దార్ వెంకటస్వామి, పెద్దతండ గ్రామ సర్పంచి భూక్య సుశీల, సబ్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్, చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఆర్.సురేష్, పారా లీగల్ వాలంటీర్ యస్.రవళిక, ఆర్.ఐ. బి.కస్నా, పంచాయతీ కార్యదర్శి రాజు, పెద్ద తండావాసులు పాల్గొన్నారు.

# వేగవంతంగా భూ సేకరణ పనులు

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**జనగామ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 05 (ప్రజాజ్యోతి) :** భూసేకరణ



ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా, వేగవంతంగా చేపట్టి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని, సంబంధిత రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సూచించారు. కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్ లో గురువారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆధ్వర్యంలో భూసేకరణ పురోగతిపై సమీక్ష సమావేశం జరిగింది. ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణలో వివిధ దశల పురోగతిని జిల్లా కలెక్టర్ సమీక్షించారు. యూనిట్--1 పరిధిలో అవార్డు , పీఎన్ దశలో, పెండింగ్లో ఉన్న భూసేకరణ ప్రక్రియ కు సంబంధించిన అవార్డు విచారణను రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల అధికారులు, సర్వేయర్లతో కలిసి గ్రామాల వారీగా సంయుక్త తనిఖీల ద్వారా ఒక వారం లోపు పూర్తి చేయాలని, పెగ్ మార్కింగ్ పనులను ఒక నెలలోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. యూనిట్--2 పరిధి కి సంబంధించి పెండింగ్ లో ఉన్న వివిధ పనులను ఒక వారం లోపు, పెగ్ మార్కింగ్ను ఒక నెలలోపు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలను కలెక్టర్ జారీ చేశారు. రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్, జనగాం పరిధిలో అవార్డు దశలో ఉన్న భూసేకరణ పెండింగ్లో పనులను వారం లోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. చీతకోడూరు ఆర్ఎంసి సంబంధించి అవార్డు విచారణను సర్వే మరియు పేమెంట్ వెరిఫికేషన్ టీం ద్వారా ఇరిగేషన్, రెవెన్యూ శాఖల అధికారులు మరియు సర్వేయర్లతో కలిసి సంయుక్త తనిఖీ నిర్వహించి, పెండింగ్లో ఉన్న పనులను పూర్తిచేయాలని సూచించారు. అశ్వరావుపల్లి ఆర్ ఎం సి కు సంబంధించిన భూసేకరణను కూడా వారం లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బెన్ షాలోమ్, రెవెన్యూ డివిజనల్ అధికారులు జనగాం, ఘనపూర్ స్టేషన్, ప్రత్యేక ఉప కలెక్టర్ ఇరిగేషన్, ప్రాజెక్టులు యూనిట్--1 మరియు 2 చీఫ్ ఇంజనీర్ వరంగల్, సూపరింటెండింగ్ ఇంజనీర్, ఈఈలు, డిప్యూటీ ఈఈలు, ఏఈలు పాల్గొన్నారు.

# 18 వార్డు బి.ఆర్.ఎస్ అభ్యర్థి గ్యాదంగి తిరుపతిని అధిక మెజార్టీతో గెలిపించండి

**మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి**





**భూపాలపల్లి టౌన్, (ప్రజా జ్యోతి, ఫిబ్రవరి 5.** గురువారం రోజున భూపాలపల్లి మున్సిపల్ పరిధిలోని 18 వ వార్డులో బి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి ప్రచారం నిర్వహించారు .ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ 18 వ వార్డు అభ్యర్థి గ్యాదెంగి తిరుపతిని అత్యధిక మెజార్టీతో, మీ అమూల్యమైన ఓటును కారు గుర్తుపై వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ ,పార్టీ పట్టణ అధ్యక్షులు కటకం జనార్దన్ తో పాటు 18 వ వార్డు నాయకులు గట్టయ్య, రాజేందర్, రాయమల్లు, రాజు రజిత, తదితరులు పాల్గొన్నారు.

# బొట్ల రాజయ్యకు నివాళి



**పర్వతగిరి, ఫిబ్రవరి 05 (ప్రజాజ్యోతి):** పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ వార్డ్ నెంబర్ బొట్ల యాకయ్య అనారోగ్యంతో మృతి చెందగా స్థానిక గ్రామ సర్పంచ్ చీదురు శంకర్, ఎనుమాముల మార్కెట్ మాజీ డైరెక్టర్ పిన్నింటి సునీల్ రావు హాజరై భౌతిక దేహనికి పూలమాలవేసి నివాళు లు అర్పించి, వారి కుమారులు శ్రీకాంత్, ప్రశాంత్ లను పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల అనిల్,వార్డ్ నెంబర్స్ జనగం వెంకన్న, రంగు వెంకన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు నీరటి వెంకన్న, బుద్దె కుమారస్వామి,నర్సయ్య, సిరికొండ వెంకటేశ్వర్లు,భాస్కర్ నాయక్, చిదురు మల్లేశం, తిరుపతి, నాగుల బాబు, బొట్ల కనకరాజు, చిన్నపెల్లి నిరంజన్, చింతకుంట్ల రమేష్, జంగా శ్రీశైలం, ఆర్వం యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

# దేవాదుల జలాలతో నల్లబెల్లి పరవళ్లు

**మూడుచెక్కలపల్లి లింక్ కెనాల్ నుంచి సాగునీటి విడుదల**

**5 వేల ఎకరాలకు లబ్ధి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి వెల్లడి**



**నల్లబెల్లి, ఫిబ్రవరి 5( ప్రజా జ్యోతి):** నల్లబెల్లి మండలంలోని చెరువులకు జలకళ సంతరించుకోనుంది. దేవాదుల ఎత్తిపోతల పథకం ద్వారా మండల పరిధిలోని చెరువులను నింపేందుకు మూడుచెక్కలపల్లి లింక్ మెయిన్ కెనాల్ నుంచి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గురువారం నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రబీ సీజన్‌లో సాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.??ప్రస్తుత సాగునీటి విడుదలతో మండలంలోని సుమారు 5 వేల ఎకరాలకు ప్రయోజనం చేకూరనుందని ఎమ్మెల్యే వివరించారు. రైతుల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. సాగునీటి సరఫరాలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నాం అని ఆయన స్పష్టం చేశారు. ఎండలు ముదురుతున్న తరుణంలో దేవాదుల జలాలు విడుదల కావడంపై స్థానిక రైతాంగం హర్షం వ్యక్తం చేస్తోంది.?ఈ నీటి విడుదల కార్యక్రమంలో ఇరిగేషన్ సీఈ కుమారస్వామి, ఎస్ఈ స్వామి, ఈఈ నారాయణ, సుదర్శన్, డీఈ యశ్వంత్, ఏఈలు. నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతి రెడ్డి, జిల్లా కార్యదర్శి మాలోత్ రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, ఇస్తారు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేసిన డిఎన్ఆర్ ట్రస్ట్

**వెంకటాపురం,ఫిబ్రవరి 5 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల(జడ్పీహెచ్ఎస్)నందు పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు డిఎన్ఆర్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం ఉచితంగా స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు.రాబోయే వార్షిక పరీక్షల్లో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించాలనే ఉద్దేశంతో ట్రస్ట్ నిర్వాహకులు ఈ వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు.?ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జీవివి సత్యనారాయణ మాట్లాడుతూ..గ్రామీణ ప్రాంత విద్యార్థుల చదువుపై ప్రత్యేక శ్రద్ధ వహించి,వారికి నాణ్యమైన స్టడీ మెటీరియల్‌ను ఉచితంగా అందజేసిన డిఎన్ఆర్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.పరీక్షల సమయంలో ఈ మెటీరియల్ విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని,ఈ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్నటువంటి 137 మంది విద్యార్థులకు 2800 రూపాయల గల స్టడీ మెటీరియల్ ప్రతి ఒక్క విద్యార్థికి అందజేయడం జరిగిందని,దీనిని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు పాఠశాలకు,గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.అనంతరం?ట్రస్ట్ ప్రతినిధులు



మాట్లాడుతూ.. పేద,మధ్యతరగతివిద్యార్థులకువిద్యనందించడంలో మా ట్రస్ట్ ఎల్లప్పుడూ ముందుంటుందని,పదవ తరగతి అనేది విద్యార్థుల జీవితంలో కీలకమైన మలుపని అన్నారు.ఏజెన్సీలో సరైన వనరులు లేక ఏ విద్యార్థి చదువులో వెనుకబడకూడదనే లక్ష్యంతో ఈ మెటీరియల్ పంపిణీ చేశామని,భవిష్యత్తులో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తా మని అన్నారు.విద్యార్థులు పుస్తకాలు అందుకున్న సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బి శ్రీనివాస్,జై నుంజాత,బిజయరాం,గంగా,చెల్లెమ్మ,సిహెచ్ శేష నరసింహారావు,విద్యార్థులు పాల్గొన్నారు.


# ఎదిర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా డే కార్యక్రమం

**వెంకటాపురం,ఫిబ్రవరి 5 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని ఎదిర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో ఆశా డే కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం ఆశా కార్యకర్తల నెలవారి రిపోర్టును పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ..జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ చంద్రకాంత్ ఆదేశాల మేరకు జనవరి 30 నుండి ఫిబ్రవరి 13 వరకు జరిగే జాతీయ కుష్టి నిర్మూలన స్పర్శ కుష్టు వ్యాధి అవగాహన కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సబ్ సెంటర్లలోని గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని వైద్య సిబ్బందికి,ఆశ కార్యకర్తలకు



తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వైద్యులు,వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# పలు శుభకార్యాలలో పాల్గొన్న కొమురవెల్లి దేవస్థానం చైర్మన్ గంగం నరసింహారెడ్డి





**తరిగొప్పుల ఫిబ్రవరి 5 (ప్రజాజ్యోతి) :** నర్మెట్ట అంగడి బజార్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఇట్టబోయిన సురేష్ హోటల్ టోల్ గేట్ దాబాను కొమురవెల్లి దేవస్థాన చైర్మన్ గంగం నరసింహారెడ్డి ఘనంగా ఓపెనింగ్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల మధ్యే ఉండి వారి ఆనందాల్లో, బాధల్లో భాగస్వాములవ్వడమే తనకు లభించిన గొప్ప సేవా అవకాశం అని పేర్కొన్నారు. యువత ఉపాధి అవకాశాలు, స్థానిక వ్యాపారాల అభివృద్ధి, సంప్రదాయ కార్యక్రమాలకు ప్రోత్సాహం ఇవ్వడం తన నిరంతర కర్తవ్యమని తెలిపారు. ఇలాంటి శుభకార్యాలలో పాల్గొనడం ద్వారా సమాజంలో సౌహార్దం, ఐక్యత మరింత బలపడుతుందని అన్నారు. అలాగే నర్మెట్టలోని కేవీఆర్ గార్డెన్స్ లో నిర్వహించిన మడిపెద్ది నాగరాజు స్వప్న దంపతుల కుమార్తె శారీ ఫంక్షన్‌లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమం లోప్రజ్ఞాపురం శ్రీధర్, కె. రామకృష్ణ, సిహెచ్ కుమార్, పరశు రాములు, డీజే రాజు, వీ రాజు, కొన్నే అంజనేయులు, కృష్ణ, మహేందర్, యాకూబ్, జంగిటి అంజయ్య, ఎం. స్వామి, శ్రీను, బుగులయ్య, రాజు, రవి సంపత్ తదితరులు పాల్గొన్నారు

# నర్సంపేట మున్సిపాలిటీ ఎలక్షన్లలో 19 వార్డులో కాంగ్రెస్ జోరు

**-ఇంటింటికీ విజయ్ కుమార్ ప్రచారం**



**నర్సంపేట ఫిబ్రవరి 5(ప్రజా జ్యోతి ):** నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డులో ఎన్నికల సందడి నెలకొంది. కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి ఎలకంటి విజయ్ కుమార్ విజయాన్ని కాంక్షిస్తూ వార్డు ఇన్చార్జి చల్లా శ్రీపాల్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం విస్తృత ప్రచారం నిర్వహించారు. వార్డులోని ప్రతి గడపకూ తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన గ్యారెంటీలను, అభివృద్ధి ప్రణాళికలను ప్రజలకు వివరించారు. చల్లా శ్రీపాల్ రెడ్డి నాయకత్వంలో సాగుతున్న ఈ ప్రచారానికి స్థానిక ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. మహిళలు, యువత పెద్ద ఎత్తున తరలివచ్చి హస్తం గుర్తుకు మద్దతు తెలుపుతున్నారు. ప్రజల కష్టసుఖాలు తెలిసిన వ్యక్తిగా శ్రీపాల్ రెడ్డి వార్డు సమస్యలపై స్పందిస్తున్న తీరును చూసి, ఓటర్లు తమ పూర్తి మద్దతును ప్రకటిస్తున్నారు. ఈ సందర్భంగా చల్లా శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ వార్డులో పెండింగ్‌లో ఉన్న డ్రైనేజీ వ్యవస్థ,వీధి దీపాలు, తాగునీటి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా తాము ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. ఎలకంటి విజయ్ కుమార్ గెలుపుతోనే 19వ వార్డు సమగ్ర అభివృద్ధి సాధ్యమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అభివృద్ధిని చూసి ఓటేయండి, ప్రజా బలం,కార్యకర్తల పట్టుదలతో ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని స్పష్టం చేశారు. ప్రచారంలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొని “ఓటు ఫర్ హ్యాండ్” అంటూ నినాదాలతో హోరెత్తించారు.

# పభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**సర్పంచ్ గిరగాని క్రాంతి కుమార్ గౌడ్**



**కొడకండ్ల, ఫిబ్రవరి 05 ( ప్రజాజ్యోతి) :** ఆరోగ్యమే మహాభాగ్యమని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను వినియోగం చేసుకోవాలని రామవరం సర్పంచ్ గిరగాని క్రాంతి కుమార్ గౌడ్ అన్నారు. రామవరం గ్రామంలోని నాల్గవ అంగన్వాడీ సెంటర్ లో నిర్వహించిన ఆరోగ్య లక్ష్మీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి గర్భిణీ, బాలెంతలు అంగన్వాడీ సెంటర్ లొకి వచ్చి ప్రభుత్వం అందిస్తున్న సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా అన్నప్రాసన, అక్షారఅబ్యాసం కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి బాకీ నాగమణి, అంగన్వాడీ టీచర్ బాల్నె రేణుకా దేవి, గర్భిణీలు, బాలింతలు, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

# పూలే అంబేద్కర్ సేవారత్న అవార్డుల దరఖాస్తు లకు ఆహ్వానం



**గణపురం ప్రజాజ్యోతి ఫిబ్రవరి05:** అత్యంత ప్రతిష్టాత్మకమైన మహాత్మా జ్యోతిరావు పూలే, డా. బి. ఆర్. అంబేద్కర్, ఎ. పి. జె. అబ్దుల్ కలాం, సేవా రత్న, సాహిత్య రత్న, ఉత్తమ సర్పంచ్, విద్యారత్న, ఉమెన్ లీడర్ షిప్ అవార్డుల స్వీకరణకు గాను బహుజన సాహిత్య అకాడమి (బి ఎస్ ఏ) ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ వారు ఆహ్వానిస్తున్నారు. ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తిరుపతిలో నిర్వహించే బహుజన సాహిత్య అకాడమి 18 వ నేషనల్ కాన్ఫరెన్స్ లో ఈ అవార్డులను అందజేస్తారు 2026, మార్చి 15 వ తేదీన తిరుపతి లో నిర్వహించే ఈ కాన్ఫరెన్స్ కు సౌత్ ఇండియాలోని తెలంగాణ ఆంధ్రప్రదేశ్,కర్ణాటక, కేరళ, తమిళనాడు మరియు పుదుచ్చేరి రాష్ట్రాల నుండి సుమారుగా 600 మంది డెలిగేట్స్ ఈ కాన్ఫరెన్స్ కు హాజరవుతారని తెలియజేసారు. ఒకరోజు పాటు నిర్వహించే ఈ కాన్ఫరెన్స్ లో మార్నింగ్ సెషన్ లో సౌత్ ఇండియాలో ఎస్.సి, ఎస్. టి, బి. సి అండ్ మైనారిటీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం చర్చిస్తారు. ఆఫ్టర్ నూన్ సెషన్ లో అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించబడును ఈ అవార్డులకు ఎస్. సి, ఎస్. టి, బి. సి మైనారిటీలతో పాటుగా పూలే, అంబేద్కర్ సిద్ధాంత భావజాలంతో పనిచేసే అగ్రకులాల వారు కూడా దరఖాస్తు చేయవచ్చును,అదే విధంగా ప్రజా ఉద్యమ కారులు,సంఘ సేవకులు, కవులు, రచయితలు, స్వచ్ఛంద సంస్థల వారు ఈ దరఖాస్తు కు అర్హులు అవుతారు. ఈ బహుజన సాహిత్య అకాడమి జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ వ్యవహరిస్తుంగా అవార్డు సెలెక్షన్ కమిటీ సభ్యులుగా బొమ్మకంటి రాజేందర్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు దరఖాస్తు చేయదలిచినవారు న్యూ శ్రీ ఫ్లెక్స్ ప్రింటింగ్ హన్మకొండ చౌరస్తా 9989949653 సంప్రదించగలరు.

# సీఎం కప్ క్రీడల్లో నారాయణ హై స్కూల్ విద్యార్థుల ప్రతిభ



**గణపురం ప్రజాజ్యోతి ఫిబ్రవరి05 :** గణపురం మండల స్థాయిలో నిర్వహించిన సీఎం కప్ క్రీడా పోటీల్లో శ్రీ నారాయణ హై స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఖో-- ఖో పోటీల్లో కొర్ర సాత్విక, కొరే అభిగ్న, కబడ్డీ పోటీల్లో కసుకుంట్ల రక్షిత్, గొర్రె నిహారిక, మొర్రి రేణుక, లాంగ్ జంప్‌లో ఓదెల ఉదయ్ తేజ్, వెయిట్ లిఫ్టింగ్‌లో రాజోజు హర్షిత్, నీలపురి రోహిత్ విజయం సాధించి అసెంబ్లీ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.అదే విధంగా బల్లెం విసురుడు పోటీల్లో పీఈటీ గుండ్ల కార్తీక్ మండల స్థాయిలో మొదటి స్థానంలో నిలిచి ప్రశంసలు అందుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ నాగనబోయిన రవి, కరస్పాండెంట్ పోతుగంటి శశిధరచారి ప్రధానోపాధ్యాయురాలు స్వప్నాచారి విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు రాజేందర్, కార్తీక్‌తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యారంగానికి కేంద్ర బడ్జెట్ నిర్లక్ష్యం

**ఏఐఎఫ్‌డీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు మార్త నాగరాజు**




**నల్లబెల్లి, ఫిబ్రవరి 5( ప్రజా జ్యోతి):** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026-27 వార్షిక బడ్జెట్‌లో విద్యారంగాన్ని పూర్తిగా విస్మరించిందని ఏఐఎఫ్‌డీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు మార్త నాగరాజు విమర్శించారు. గురువారం నల్లబెల్లిలో నిర్వహించిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మొత్తం బడ్జెట్‌లో విద్యకు కేవలం 2.6 శాతం మాత్రమే కేటాయించడం సిగ్గుచేటన్నారు. జీడీపీలో 6 శాతం విద్యకు ఖర్చు చేయాలన్న కనీస నిబంధనను కేంద్రం పట్టించుకోలేదని ఆరోపించారు.గ్రామీణ ప్రాంత పేద, మధ్యతరగతి విద్యార్థులకు విద్యను దూరం చేసి, విద్యారంగాన్ని ప్రైవేట్ శక్తులకు అప్పగించడమే ప్రభుత్వ లక్ష్యంగా కనిపిస్తోందన్నారు. ఎన్‌ఈపీ-2020 అమలుకు అవసరమైన నిధులు కేటాయించడంలో ప్రభుత్వం విఫలమైందని, ప్రభుత్వ పాఠశాలలు మూతపడుతుండగా ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉందన్నారు. నిరుద్యోగ సమస్యపై కూడా బడ్జెట్‌లో స్పష్టత లేదని తెలిపారు. విద్యారంగానికి నిధులు పెంచకపోతే దేశవ్యాప్త ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్‌డీఎస్ గర్ల్స్ కన్వీనర్ గణిపాక బిందు, జిల్లా కమిటీ సభ్యులు రాకేష్, సాగర్, అజయ్ పాల్గొన్నారు.

# ఆర్ఎంపి పి.ఎం.పి వెల్ఫేర్ అసోసియేషన్ మండల అధ్యక్షుడిగా దౌడు రమేష్

**గణపురం ప్రజాజ్యోతి ఫిబ్రవరి05:** గణపురం మండల ఆర్.ఎం.పి పి.ఎం.పి వెల్ఫేర్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు గా మైలారం గ్రామానికి చెందిన దౌడ్. రమేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం గణపురం మండల కేంద్రంలోని రాజ రాజేశ్వరి ఫంక్షన్ హాల్ లో జిల్లా అధ్యక్షుడు కత్తి సంపత్. రాష్ట్ర ఉపాధ్యక్షులు. గుంటోజు వెంకట్ నారాయణ. రాష్ట్ర నాయకులు వైనాల వెంకటేశ్వర్లు. జిల్లా చైర్మన్ చాగర్తి లక్ష్మీనారాయణ. ఎథిక్స్ కమిటీ చైర్మన్ కూతురు రమణ. ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా పప్పుల. సుధాకర్. ఉపాధ్యక్షులుగా ఎండి అజ్మత్. నటరాజ్. కోశాధికారిగా ఎండి అన్వర్ పాషా. గౌరవ అధ్యక్షులుగా నడిగోటి. రాములు. ప్రచార కార్యదర్శిగా సాంబశివుడు. అధికార ప్రతినిధిగా శ్రీధర్. సహాయ కార్యదర్శిగా సతీష్. మహిళా అధ్యక్షురాలుగా సంధ్య. స్టీరింగ్ కమిటీ చైర్మన్ గా నగేష్. ఈసీ నెంబర్ లుగా శివకుమార్. రఘుపతి. అంజి. భాస్కర్. శ్రీనివాస్. ధనంజయ. నాగరాజు. రమేష్ లను ఎన్నుకున్నారు. తన ఎన్నికకు సహకరించిన పెద్దలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. సంఘం అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తానని సంఘం కోసం కమ్యూనిటీ హాల్ నిర్మించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.



# 5వ వార్డు అభ్యర్థి భుక్య స్రవంతి--నరేష్ కి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే నాగరాజు





**వర్ధన్నపేట ఫిబ్రవరి 5, ప్రజా జ్యోతి :**
వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు అభ్యర్థి భుక్య స్రవంతి -- నరేష్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ దుబ్బేట తండా, సవట్ తండాలలో ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు పాల్గొన్నారు.ఈ సందర్భంగా తండా వాసులు గిరిజన సంప్రదాయ నృత్యాలతో ఎమ్మెల్యే నాగరాజు కి ఘన స్వాగతం పలికి బ్రహ్మరథం పట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజ మాట్లాడుతూ,ఖమ్మం హైవే నుంచి గుబ్బేట్ట రూ.3 కోట్ల నిధులతో బీటీ రోడ్డు నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. అలాగే రూ.2 కోట్ల నిధులతో బంజారా భవన్ మంజూరు చేయించామని అన్నారు.వడ్ల కొనుగోలులో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలిసిన వెంటనే కొత్త ఐకెపి సెంటర్ ఏర్పాటు చేయించామని పేర్కొన్నారు. గత ప్రభుత్వం తండాలను అక్రమంగా మున్సిపాలిటీలో చేర్చిందని, ప్రజల ఆకాంక్ష మేరకు త్వరలోనే తండాలను గ్రామ పంచాయతీలుగా మారుస్తామని హామీ ఇచ్చారు.కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ సన్నబియ్యం పంపిణీ, జ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయని తెలిపారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డ నాటి నుంచి ఇప్పటివరకు రూ.34 కోట్ల నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. వర్ధన్నపేట పట్టణంలో ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో 100 పడకల ఆసుపత్రికి ఇటీవలే శంకుస్థాపన చేశామని, దీని ద్వారా తండాలు, గూడాలు, చుట్టుపక్కల ప్రాంతాలకు వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని వివరించారు.ఇటీవలే మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సుమారు రూ.294 కోట్ల నిధులతో ఇంటిగ్రేటెడ్ స్కూల్, మినీ స్టేడియం, సబ్ జైలు, మున్సిఫ్ కోర్టు నిర్మాణాలకు శంకుస్థాపన చేశారని తెలిపారు. ఈ పనులలో అవుట్‌సోర్సింగ్ ఉంటే వచ్చే ఉద్యోగాల్లో స్థానికులకే తొలి ప్రాధాన్యత కల్పిస్తామని హామీ ఇచ్చారు.పది సంవత్సరాలు పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఏమిటో, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత జరుగుతున్న అభివృద్ధి ఏమిటో ప్రజలు గమనించాలని, 5వ వార్డు అభ్యర్థి భుక్య స్రవంతి -- నరేష్ కి చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని గిరిజన సోదర సోదరీమణులను ఎమ్మెల్యే నాగరాజు కోరారు.ఈ ప్రచార కార్యక్రమంలో వర్ధన్నపేట మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్య నారాయణ, ఇంచార్జీ జాతోతు శ్రీనివాస్ నాయక్, స్థానిక నాయకులు మోహిబుబ్, రమేష్, మంగ్య ,తారాభాయ్ తో పాటు స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా జ్యోతి పత్రిక 2026 డైరీని ఆవిష్కరించిన

**ఎమ్మెల్యే నాగరాజు, డిసిసి అధ్యక్షుడు ఆయూబ్**



**వర్ధన్నపేట ఫిబ్రవరి 5,ప్రజా జ్యోతి :**
ప్రజా జ్యోతి దినపత్రిక 2026 సంవత్సరం నూతన డైరీ ని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మరియు వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ ఆయుబ్, మాజీ టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు లతో కలసి ఆవిష్కరించారు. గురువారం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో గల ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో వర్ధన్నపేట ప్రజా జ్యోతి రిపోర్టర్ మహమ్మద్ రఫీ తో కలిసి ఈ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు, ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా అధ్యక్షులు తూళ్ల రవి, వర్ధన్నపేట మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, యూత్ అధ్యక్షులు పత్రి భాను ప్రసాద్, పర్వతగిరి మండల అధ్యక్షుడు జాటో శ్రీనివాస్ నాయక్, మాజీ పి ఎస్ సి ఎస్ చైర్మన్ రాజేష్ కన్నా, మహిళ కాంగ్రెస్ నాయకులు నూతన కౌన్సిలర్ అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

## సినీ హీరో గౌడ నాయకుడు జైహింద్ గౌడ్ ఆధ్వర్యంలో కొడకండ్ల సర్పంచుకు ఘన సన్మానం

**కొడకండ్ల, ఫిబ్రవరి 5 (ప్రజాజ్యోతి) :** ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికలలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గెలుపొందిన గౌడ సర్పంచులకు , ఉపసర్పంచులకు సినీ హీరో జైహింద్ గౌడ్ ఆధ్వర్యంలో రవీంద్ర భారతిలో గురువారం



ఆత్మీయ సన్మానం కార్యక్రమాన్ని ఏర్పాటు చెసి గెలుపొందిన సర్పంచులను, ఉప సర్పంచ్ లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ ను పాపన్న ట్రస్ట్ ఆధ్వర్యంలో జైహింద్ గౌడ్, గౌడ సంఘాల రాష్ట్ర నాయకులతో కలిసి సన్మానం చేశారు. గౌడన్నలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, పాపన్న వారసత్వంతో బహుజనులను ఏకం చేసి పాలించాలని వక్తలు అన్నారు. ఈ కార్యక్రమంలో సుప్రజ హాస్పిటల్ ఎం.డి సిగ విజయ్ కుమార్ గౌడ్, సంఘం నాయకులు బొమ్మగాని విక్రమ్ గౌడ్, గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడిశెట్టి వెంకన్న గౌడ్, కప్పల రంగయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వన మైసమ్మ పోళీ వేడుకలు

**కొడకండ్ల, ఫిబ్రవరి 05 (ప్రజాజ్యోతి) :**
మండలంలోని రామవరం గ్రామంలో గౌడ కులస్తులకు ఆరాధ్యదైవం అయిన వన మైసమ్మ కు ఘణంగా పోళి వేడుకలు నిర్వహించారు. కంఠ మహేశ్వరునికి , రేణుకా ఎల్లమ్మ తల్లి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గిరగాని క్రాంతి కుమార్ గౌడ్ మాట్లాడుతూ బహుజనుల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని, స్థానిక ఎమ్మెల్యే సహకారంతో గౌడ కులస్తులకు పూర్తిగా సహకారం అందిస్థామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గిరగాని క్రాంతి కుమార్ గౌడ్, గౌడ సొసైటీ అధ్యక్షుడు బొమ్మగాని వెంకన్న గౌడ్, ఉపాధ్యక్షుడు గిరగాని యాకన్న గౌడ్, కోశాధికారి బాల్నె కుమార స్వామి గౌడ్, డైరెక్టర్ లు బొమ్మగాని కొమురయ్య గౌడ్, ఆకుల యాకమల్లు గౌడ్, కూనూరు సైదులు గౌడ్, మాదాస్ వీరయ్య గౌడ్ , గిరగాని చంద్ర మౌళి గౌడ్ పాల్గొన్నారు.



## మాజీ ఎమ్మెల్యే రాంరెడ్డి కి కన్నీటి వీడ్కోలు

**జన సందోహం నడుమ అంతిమ యాత్రలో మల్హర్ నాయకులు**



**మల్హర్, ఫిబ్రవరి 05 ప్రజాజ్యోతి :**
మంథని మాజీ ఎమ్మెల్యే చందుపట్ల రాంరెడ్డి అంతిమ యాత్ర గురువారం మంథని పట్టణం నుండి ముత్తారం మండలంలోని సీతంపేటలో ఉన్న తన ఫాం హౌస్ వరకు కొనసాగగా ఈ అంతిమయాత్రలో మల్హర్ రావు మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాళేశ్వరం దేవస్థానం మాజీ డైరెక్టర్ బండి రాజయ్య, తెలంగాణ ఉద్యమ కారులు ముడితనపెల్లి ప్రభాకర్, షేక్ చాంద్ పాష, చొప్పరి రాజు, మీనుగు నాగేష్, తోకల గణేష్ తదితరులు మాజీ ఎమ్మెల్యే రాంరెడ్డి అంతిమయాత్రలో పాల్గొని కన్నీటి జోహార్లు తెలిపుతూ పాడె మోసి తుది విడ్కోలు పలికారు. నిజాయితీ, నిబద్దత, నిస్వార్థానికి నిలువుటద్దం చందుపట్ల రాంరెడ్డి అని కొనియాడారు. ఎమ్మెల్యే పదవికి, శాసనసభకే వన్నెతెచ్చిన ప్రజా నాయకుడు రామ్ రెడ్డి అని నిస్వార్ధంగా ఎలాంటి అవినీతికి, అక్రమాలకు చోటు లేకుండా పదవీ బాధ్యతలు నిర్వహించి నిరంతరం ప్రజల కోసం, రైతు సమస్యల పరిష్కారం కోసం, విద్యుత్, సాగునీరు త్రాగునీరు కోసం, మలిదశ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం విశేషంగా కృషిచేసి మంథని నియోజకవర్గంలో ప్రజల మనిషిగా పేరుందారని కొనియాడుతూ ఘన నివాళులర్పించారు. స్వర్గీయ రాంరెడ్డి సార్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరిన తండ్రి, కొడుకు

**నర్సంపేట ఫిబ్రవరి 5 (ప్రజా జ్యోతి):**
నర్సంపేట 18వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం,బిఆర్ఎస్వి పట్టణ విద్యార్థి విభాగం అధ్యక్షులు దేవోజు హేమంత్లకునర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది.ఈ సందర్భంగా దొంతి మాధవ రెడ్డి వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో 18వ వార్డు ఎన్నికల ఇంచార్జ్,వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి,వార్డు నాయకులు,పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



# కుందారంలో పులి సంచారం నిర్ధారించిన ఫారెస్ట్ అధికారులు

## గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి గ్రామ సర్పంచ్ కూకట్ల రాజు



**లింగాల గణపురం, ఫిబ్రవరి, 5 (ప్రజాజ్యోతి):** జిల్లా కేంద్రానికి సుమారు రెండు కిలోమీటర్ల పరిధిలో గల శామీర్పేట గ్రామం కోమటిరెడ్డి సుశీల వృద్ధాశ్రమం దగ్గర గత రాత్రి 11:30 సమయంలో సీసీ ఫుటేజ్ లో పులిని గుర్తించినట్లు స్థానిక పోలీస్ అధికారులకు అడవి శాఖ అధికారులను సమాచారం అందజేశారు గురువారం ఉదయం లింగాల గణపురం మండలంలోని కుందారం గ్రామంలో వల్లాల వెంకన్న వ్యవసాయ బావి మొక్కజొన్న తోటలో పులి పాదముద్రలను గుర్తించి పోలీసు వారికి అటవీశాఖ అధికారులకు సమాచారం ఇవ్వగా వెంటనే స్పందించినా లింగాల గణపురం మండల ఎస్సై శ్రావణ్ కుమార్ అటవీశాఖ అధికారులతో పులి పాదముద్రలను గుర్తించి అవి పులి పాదముద్ర లేనని నిర్ధారించారు. ఈ సందర్భంగా అటవీశాఖఅధికారులు మాట్లాడుతూ పులి జీవన శైలి విధాన ప్రకారం రాత్రి వేళలో సంచరిస్తుందని ప్రజలు ఎలాంటి భయాందోళన గురి కాకుండా రాత్రి వేళలో వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లే రైతులు జాగ్రత్తగా వెళ్లాలని సూచించారు.

# అక్కరాజుపల్లి గ్రామంలో ఉపాధి హామీ పనులకు ప్రారంభం



**తరిగొప్పుల ఫిబ్రవరి 5 (ప్రజాజ్యోతి :** అక్కరాజుపల్లి గ్రామంలో 2026--2027 సంవత్సరానికి గాను ఉపాధి హామీ పథకం పనులు నేడు అధికారికంగా ప్రారంభమయ్యాయి. రైతుల వ్యవసాయ భూముల వరకు బాట ఏర్పాటును లక్ష్యంగా చేసుకొని ఈ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ మంచినీళ్ల రాజు ముఖ్య అతిథిగా హాజరై, ఉపాధి కూలీలతో కలిసి పనులను ప్రారంభించారు. గ్రామ అభివృద్ధే లక్ష్యంగా, రైతులకు సాగు సౌకర్యాలు మెరుగుపడేలా ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామ ప్రజలకు ఉపాధి కల్పించడమే కాకుండా వ్యవసాయానికి అవసరమైన మౌలిక వసతులు అభివృద్ధి చెందుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆకుల సురేష్, వార్డు సభ్యులు మేకల జ్యోతి, పురుమని అనూష, కందారపు సంపత్, బోగం అనూప్,కారోబార్ అక్తర్ ఫీల్డ్ అసిస్టెంట్ ప్రసాద్, ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డెలివరీల సంఖ్య పెరిగే విదంగా గర్భిణీలకు అవగాహన కల్పించాలి

**-జిల్లా వైద్యాధికారి డాక్టర్ మల్లికార్జునరావు**



**రఘునాథపల్లి, ఫిబ్రవరి 5 ( ప్రజాజ్యోతి ):** రఘునాథపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డెలివరీల సంఖ్య పెరిగే విధంగా గర్భిణీలకు అవగాహన కల్పించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ మల్లికార్జున్ రావు వైద్య సిబ్బందికి సూచించారు. గురు వారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య వైద్యాధికారి డాక్టర్ మల్లికార్జునరావు ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుతున్న సేవలను గురించి ఆసుపత్రికి వచ్చిన రోగులను అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో జరుగుతున్న అన్ని కార్యక్రమా లను రివ్యూ చేయడంతో పాటు రికార్డులు పరిశీలించి అయన సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది. ఇట్టి తనిఖీల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ కమల్ హాసన్,మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ డాక్టర్ ప్రీతి,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రామ్ కిషన్, హెచ్ఈఓ ప్రభాకర్,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం కప్ మండల స్థాయి క్రీడాలు ప్రారంభం..



**ఎల్కతుర్తి ఫిబ్రవరి 5 (ప్రజా జ్యోతి)** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని కార్మెల్ పాఠశాల ఆవరణంలో సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలను గురువారం ఎల్కతుర్తి మండల అభివృద్ధి అధికారి ఎంపీడీవో ఎన్. విజయ్ కుమార్ స్థానిక సర్పంచ్ మునిగడప లావణ్య, సీఐ పులి రమేష్ విద్యాధికారి చదువుల సత్యనారాయణ సీఎం కప్ క్రీడా పోటీలను సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ, క్రీడలు స్నేహభావాన్ని పెంపొందించటమే కాకుండా క్రమశిక్షణ న్యాయకత్వ లక్షణాలను పెంచుతాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. విద్యార్థులు చదువుతోపాటుగా క్రీడల్లోనూ ప్రతి చూపాలని సర్పంచ్ సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒలింపిక్స్ క్రీడల్లో తెలంగాణకు ప్రతినిత్యం పెంచే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారని తెలిపారు. బాలికల వాలీబాల్ పోటీల్లో గెలుపొందిన బావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులను సిఐ రమేష్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి సర్పంచ్ మునిగడప లావణ్య, ఎంపీడీవో ఎన్. విజయ్ కుమార్, సర్కిల్ ఇన్స్పెక్టర్ పులి రమేష్, ఎస్సై అక్కినపల్లి ప్రవీణ్ కుమార్, మండల విద్యాధికారి చదువుల సత్యనారాయణ, నోడల్ ఆఫీసర్ రమణారెడ్డి, పి ఈ టి లు సుధాకర్, రాముడు, అన్ని పాఠశాలల పిఈటి ఉపాధ్యాయులు సిఆర్పిలు పబ్బు రాజు గౌడ్, మర్రి రవికుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చేతి గుర్తుకు ఓటేద్దాం అవినీతిపరుల భరతం పడదాం



**నర్సంపేట ఫిబ్రవరి 5 (ప్రజా జ్యోతి):** నర్సంపేట మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా 29వ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన వేముల సంధ్య సాంబయ్య గౌడ్ చేతి గుర్తుకు ఓటెయ్యండి అభివృద్ధిని కొనసాగించండి అంటూ ఇంటింటా విస్తృత ప్రచారం నిర్వహించి ఓటర్లను ఓటు అభ్యర్థించారు ఈ సందర్భంగా 29వ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కార్యకర్తలు పెద్ద ఎత్తున వందలాది మందితో ర్యాలీ నిర్వహించి ప్రతి ఒక్కరిని ఓటు అభ్యర్థించారు. వందలాదిమంది ర్యాలీగా బయలుదేరి చేతి గుర్తుపై ఓటు వేయండి వేముల సంధ్య సాంబయ్య ను గెలిపించండి అంటూ నలుమూలలు పెక్కుటిల్లేల కాంగ్రెస్ శ్రేణులు నినాదాలు చేస్తూ వందలాదిమంది ర్యాలీ నిర్వహించి సోనా బేకరి వద్ద సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 29వ డివిజన్ ఎలక్షన్ ఇంచార్జ్ పెండ్యాల హరిప్రసాద్, దండెం రతన్ కుమార్ లు మాట్లాడుతూ అవినీతి మచ్చలేని వేముల సంధ్య సాంబయ్య చేతి గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని, అభివృద్ధి పనులను మరింత ముందుకు కొనసాగించాలని మీ ఓటు మీ వార్డు అభివృద్ధితో ముడిపడి ఉందని,అభివృద్ధిని కాంక్షిస్తూ అవినీతిపరులను తరిమికొట్టాలని ఈ సందర్భంగా ఓటర్ మహాశయులకు విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన కొనసాగిస్తుందని ప్రజల సంక్షేమం కోసమే ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని ప్రతి పథకం ప్రజలకు అందే విధంగా ప్రజాప్రతినిధులు మీకు అందుబాటులో ఉంటారని, భవిష్యత్తులో వేముల సంధ్య సాంబయ్య గౌడ్ ఎప్పుడు వార్డు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటారని మన వార్డు అభివృద్ధిని కాంక్షిస్తూ మీ ఓటు వేయాలని ప్రజలను కోరారు. మన నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆశీస్సులతో మన వార్డు అభివృద్ధి మరింత ప్రగతి పథంలో ముందంజలో నిలుస్తుందని కావున వార్డు ప్రజలందరూ ఒకే తాటిపైకి వచ్చి కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుపై ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ ర్యాలీలో కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకులు,డివిజన్ నాయకులు ,మహిళా డివిజన్ బాధ్యులు,పట్టణ విద్యార్థి నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడుతాయి

## మండల స్థాయి సీఎం కప్ క్రీడల ఎంపిక

**ఏటూరునాగారం ఫిబ్రవరి 05 ప్రజా జ్యోతి :** క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడుతాయని సీఎం కప్ జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి శ్యామ్‌సుందర్‌రెడ్డి, జిల్లా కోఆర్డినేటర్ సాంబయ్య, ఎంపీడీఓ శ్రీనివాస్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో మండల స్థాయి సీఎం కప్ క్రీడల ఎంపిక ను స్థానిక జెడ్పీహెచ్ఎస్ క్రీడామైదానంలో వాలీబాల్ టాస్ వెసి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల్లో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్ పేరుతో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్, కరాటే పోటీలను నిర్వహించినట్లు వారు తెలిపారు. చదువుతోపాటు క్రీడల్లో రాణించాలన్నారు. మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి ఉంటుందని, జిల్లా స్థాయి క్రీడలు ముగిసిన తర్వాత రాష్ట్ర స్థాయిలో క్రీడలు నిర్వహించడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. చదువుతోపాటు క్రీడలపై మక్కువ పెంచుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంఈఓ కొయ్యడ మల్లయ్య, డీటీ రాహుల్, ఎస్సై రాజ్‌కుమార్, హెచ్ఎం సాంబశివరావు, వార్డు సభ్యులు రాజు, కృష్ణవేణి .రామకృష్ణ, మధు, పీఈటీలు స్వరూప, పద్మశ్రీ. రమేష్, వెంకన్న, రవి, కరాటే మాస్టర్లు అబ్బు, హుస్సేన్, అథ్లెటిక్స్ కోచ్ కరిష్మా పాల్గొన్నారు.



## ప్రమాదవశాత్తు మరణించిన కుటుంబ సభ్యులకు 2 లక్షల ప్రమాద బీమా చెక్కు అందజేత

**ఎల్కతుర్తి పురుషుల పొదుపు సంఘం సభ్యులు**



**ఎల్కతుర్తి ఫిబ్రవరి 5 (ప్రజా జ్యోతి)**
హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఉన్నటువంటి ఎల్కతుర్తి పురుషుల పొదుపు సంఘం (1) రెగ్యులర్ గా పొదుపులు కడుతూ కొనసాగుతూ ప్రమాదవశాత్తు మరణించిన ఎల్కతుర్తి గ్రామానికి చెందిన అంబాల వెంకటస్వామి కుటుంబ సభ్యులకు ప్రమాద బీమా రావడం జరిగింది. అందుకుగాను ఎల్కతుర్తి పురుషుల పొదుపు సంఘం ఆధ్వర్యంలో రెండు లక్షల ప్రమాద బీమా చెక్కును సంఘం యొక్క అధ్యక్షుడు ఆడెపు వీరస్వామి అలాగే సంఘ సమితి అధ్యక్షుడు బరిదుల రాజిరెడ్డి మరియు సంఘం పాలకవర్గం ఘనకుడు సమితి ఘనకుడు పున్నం చందర్ చేతుల మీదుగా రెండు లక్షల ప్రమాద బీమా ను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి పురుషుల పొదుపు సంఘం సభ్యులు ఘనకులు సమితి సభ్యులు వెంకటస్వామి, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

## ప్రమాదవశాత్తు కెనాల్‌లో పడి రైతు మృతి

**రైతు ఇంటి వద్దనే ఫిర్యాదు స్వీకరించి**
**ఎఫ్ఐఆర్ నమోదు చేసిన దామెర ఎస్సై కొంక అశోక్**



**దామెర, ఫిబ్రవరి 05 (ప్రజాజ్యోతి):** ప్రమాదవశాత్తు కెనాల్ లో పడి రైతు మృతి చెందిన సంఘటన హనుమకొండ జిల్లా దామెర మండలం పులుకుర్తి గ్రామంలో చోటుచేసుకుంది. పులుకుర్తి గ్రామానికి చెందిన బొల్లం బుచ్చి మల్లయ్య (58) వ్యవసాయ వృత్తి చేసుకుంటున్న బుచ్చి మల్లయ్య తన ఎడ్లతో పొలం దున్నటానికి కూలీకి వెళ్లి పని ముగించుకొని గ్రామ సమీపంలోని ఎస్సారెస్పీ కాలువ వద్ద ఎడ్లను కడుగుతున్న సమయంలో ప్రమాదవశాత్తు ఎద్దుతో పాటు కాలువలో పడిపోయాడు. కాలువలో నీటి ప్రవాహం తగ్గిన అనంతరం గురువారం తెల్లవారుజామున మృతదేహం బయటపడింది. మృతుడి భార్య బొల్లం మల్లికాంబ కుటుంబ సభ్యులతో కలిసి ఇంటి వద్ద దుఃఖసంద్రంలో ఉండగా విషయం తెలుసుకున్న దామెర ఎస్సై కొంక అశోక్ స్వయంగా ఇంటికి చేరుకొని ఫిర్యాదు స్వీకరించారు. వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేసి శవ పంచనామా నిర్వహించి దర్యాప్తు చేపట్టారు. కెనాల్ లో కొట్టుకుపోయిన ఎద్లకు గాయాలు కాగా స్థానికులు ఎడ్లను కెనాల్ నుండి బయటికి తీశారు.

## పేకాటరాయుళ్లను పట్టుకున్న ఎస్సై అక్కినపల్లి ప్రవీణ్ కుమార్

**ఎల్కతుర్తి ఫిబ్రవరి 5 (ప్రజాజ్యోతి)**
నమ్మదగిన సమాచారం మేరకు గురువారం మధ్యాహ్నం 3:00 గంటల సమయంలో ఎల్కతుర్తి ఎస్సై అక్కినపల్లి ప్రవీణ్ కుమార్ తమ సిబ్బందితో కలిసి ఎల్కతుర్తి శివారులో కొంతమంది వ్యక్తులు పేకాట ఆడుతున్నారని సమాచారం రాగా అక్కడికి వెళ్ళగా అక్కడ ఐదుగురు వ్యక్తులు పేకాట ఆడుతూ కనిపించగా అందులో ముగ్గురు వ్యక్తులు దొరికారు మరొక ఇద్దరు వ్యక్తులు పారిపోయారు. దొరికిన వారి వివరాలు 1) అర్జం కుమార్ సన్నాఫ్ రాజయ్య ఆర్వో ఎల్కతుర్తి 2) పైడిపల్లి కిరణ్ సన్నాఫ్ చంద్రయ్య 3) బొజ్జ శ్రీధర్ సన్నాఫ్ రాజయ్య ఆర్వో ఎల్కతుర్తి గోడిశాల వేణు ఆర్వో ఎల్కతుర్తి 4) వీరు నలుగురు దొరకగా వీరి వద్ద నుండి నగదు 3100 రూపాయల నగదు మరియు మూడు సెల్ ఫోన్లు 2 టూ విల్లర్స్, పేక ముక్కలు స్వాధీనపరచుకొననైనది మరొక ఇద్దరు వ్యక్తులు అక్కడ నుండి పారిపోయారు. వారి వివరాలు తెలుసుకోగా వారి పేర్లు అని తెలిసినది ఇట్టి దాడిలో ఎల్కతుర్తి ఎస్సై అక్కినపల్లి ప్రవీణ్ కుమార్ మరియు హెడ్ కానిస్టేబుల్ విటల్ రావు, పిసి భాస్కర్ రెడ్డి, పిసి గణేష్, పిసి సుమన్, పాల్గొన్నారు

# బిఆర్ఎస్ గెలుపు పక్కా

**ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్, చల్లా**






**పరకాల, ఫిబ్రవరి 05, (ప్రజా జ్యోతి):** పరకాల మున్సిపాలిటీ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు ఖాయమని బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ ధీమా వ్యక్తం చేశారు. పరకాల పట్టణంలోని 6, 7, 8, 9, 10, 11, 20, 21వ వార్డుల్లో బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు లక్ష్యంగా ఇంటింటి ప్రచారం, స్ట్రీట్ కార్నర్ మీటింగ్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, మున్సిపాలిటీ కోఆర్డినేటర్, మాజీ చైర్మన్ కేతిరెడ్డి వాసుదేవ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వమంటూ ప్రజలను మోసం చేస్తోందని, ఆ పార్టీ అబద్ధపు హామీలే కాంగ్రెస్‌ను రాజకీయంగా బొందపెడతాయని విమర్శించారు. పరకాల పట్టణాన్ని మున్సిపాలిటీగా మార్చిన ఘనత, అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన బాధ్యత పూర్తిగా బిఆర్ఎస్ ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. గడిచిన రెండేళ్లుగా స్థానిక కాంగ్రెస్ ఎమ్మెల్యే పరకాల పట్టణానికి పట్టిన శనిలా మారారని, ఇప్పటివరకు తట్టెడు మట్టి కూడా పోయని దుస్థితి నెలకొందని ఆరోపించారు. బిఆర్ఎస్ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులకు ఇప్పుడు రంగులు వేసుకుని తమవేనంటూ కాంగ్రెస్ నేతలు గొప్పలు చెప్పుకుంటున్నారని మండిపడ్డారు. శిలాఫలకాలను ధ్వంసం చేసి కొత్తవి పెట్టుకోవడం కాంగ్రెస్ దుర్మార్గ రాజకీయానికి నిదర్శనమన్నారు. పరకాల పట్టణానికి కనీస మౌలిక సదుపాయాలు కల్పించలేని పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని, పారిశుద్ధ్యంపై దృష్టి పెట్టే సమయమూ స్థానిక ఎమ్మెల్యేకు లేదని విమర్శించారు. రెండేళ్ల కాంగ్రెస్ దగా పాలనలో రాష్ట్ర ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500 గ్యాస్ సిలిండర్, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు రూ.2500, వికలాంగులకు రూ.6000, విద్యార్థినిలకు స్కూటీలు ఇచ్చిన హామీల్లో ఒక్కటీ అమలు కాలేదని ఆరోపించారు. రాష్ట్రంలో ప్రజాపాలన కాదు, పర్సంటేజీల పాలన సాగుతోందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ మాటలు విని మళ్లీ మోసపోవడానికి ప్రజలు సిద్ధంగా లేరని, మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రిగా రావాలని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో బోగస్ కాంగ్రెస్‌కు ప్రజల చేతుల్లో గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అధికార పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

**7వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పావుశెట్టి సునీల్**



**పరకాల, ఫిబ్రవరి 5, (ప్రజాజ్యోతి):** అభివృద్ధికి కట్టుబడి ఉంటానని పరకాల మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ 7వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి పావుశెట్టి సునీల్ అన్నారు. గురువారం పరకాల పట్టణంలోని 7వ వార్డులో నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో ఆయన సీతారాంపురం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలు సునీల్‌కు ఘన స్వాగతం పలుకుతూ ఆశీర్వదించారు. ప్రచారంలో మాట్లాడిన సునీల్ అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీతోనే పట్టణంతో పాటు వార్డు అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. 7వ వార్డును అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు కట్టుబడి ఉంటానని హామీ ఇచ్చారు. తనకు మద్దతుగా ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర-2026 హుండీల లెక్కింపు ప్రారంభం

## ప్రారంభించిన దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ






**హనుమకొండ, ఫిబ్రవరి 5 (ప్రజా జ్యోతి)**
శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర--2026 సందర్భంగా 05-02-2026 తేదీన హనుమకొండలోని టి టి డి కళ్యాణ మండపంలో హుండీల లెక్కింపు ప్రక్రియ సాయంత్రం 6.00 గంటల వరకు ప్రారంభమైందని అధికారులు వెల్లడించారు. ఈ హుండీల లెక్కింపు ప్రక్రియలో దేవాదాయ శాఖ అధికారులు, ఉద్యోగులు ఇతర సేవా సమితి సభ్యులు పాల్గొని లెక్కింపు, పర్యవేక్షణ బాధ్యతలను నిర్వహించారు. హుండీల వివరాలు: సమ్మక్క (309), సారలమ్మ (309) ఐరన్ హుండీలు - 780 బట్టల హుండీలు - 45 బియ్యం హుండీలు - 03 మొత్తం హుండీలు: 828 గురువారం (05-02-2026): పొందిన నగదు మొత్తం: రూ.2,49,65,000/- బంగారం: 125 గ్రాములు. ఇనుప హుండీలను విడిగా ఉంచి, పర్యవేక్షణ అధికారుల సమక్షంలో సక్రమంగా లాక్ చేసినట్లు అధికారులు తెలిపారు. గురువారం హుండీల లెక్కింపు ప్రక్రియ శాంతియుతంగా కొనసాగింది. కాగా, నాణేల లెక్కింపు ఇంకా ప్రారంభం కాలేదని వెల్లడించారు.అదేవిధంగా గురువారం 05-02-2026 తేదీన లెక్కించబడిన రూ.2,49,65,000/- (రూపాయలు రెండు కోట్ల నలభై తొమ్మిది లక్షల అరవై ఐదు వేలు) ఈ మొత్తాన్ని పర్యవేక్షణ అధికారుల సమక్షంలో బ్యాంకు అధికారులకు అప్పగించడమైనది. హుండీల లెక్కింపు ప్రక్రియ తదుపరి రోజుల్లో కొనసాగుతుందని అధికారులు తెలిపారు.

# ఫిబ్రవరి 12 న సర్వత్రిక సమ్మెలో పాల్గొంటాం

## మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి



**ఎల్కతుర్తి ఫిబ్రవరి 5 (ప్రజాజ్యోతి)**
తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఆధ్వర్యంలో ఫిబ్రవరి 12, 2026 న నిర్వహించనున్న దేశవ్యాప్త సర్వత్రిక సమ్మెలో పాల్గొంటామని గురువారం ఎల్కతుర్తి మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) కు సమ్మె నోటీస్ అందజేశారు. 2025 నవంబర్ 21న జారీ చేసిన నాలుగు కార్మిక వ్యతిరేక లేబర్ చట్టాలను అమలు నోటిఫికేషన్ ఉపసంహరించుకోవాలని ఫిబ్రవరి/12/2026 దేశ వ్యాపిత సమ్మెలో భాగంగా మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొంటారని తెలియజేస్తున్నాము. జాతీయ కార్మిక సంఘాలు ఫెడరేషన్లు ఇచ్చిన పిలుపుమేరకు సమ్మె చేయుచున్నాము నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని వంట కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని వీరికి పెన్షన్ నెలకు 9000 రూపాయలు ఇవ్వాలని మధ్యాహ్న భోజన స్కీములో పనిచేస్తున్న వర్కర్లకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని ప్రతి విద్యార్థికి తరగతి గది తో సంబంధం లేకుండా మేనూ చార్జీ 25 రూపాయలు చెల్లించాలి వంట కార్మికులకు 12 నెలల వేతనాలు చెల్లించాలి వీరికి పిఎఫ్ ఈఎస్ఐ ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలి. గ్రీన్ ఛానల్ ద్వారా లేదా పిఎస్ ఎంఎస్ ద్వారా బడ్జెట్ కేటాయించి కార్మికుల ఖాతాలో జమ చేయాలి ప్రస్తుతం తీసుకొస్తున్న నాలుగు లేబర్ కోర్టులను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం కావున కార్మికులు ఫిబ్రవరి 12న జరిగే సార్వత్రిక సమ్మెలో మధ్యాహ్న భోజన కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని ఏఐటీయూ సి రాష్ట్ర కార్యదర్శి ధర్ముల రామ్మూర్తి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు గడ్డం లలిత, సిపిఐ ఎల్కతుర్తి మండల కార్యదర్శి శనిగరపు రాజ్ కుమార్, సర్రా స్వరూప, ఉమా, ఎర్రల వసంత, సిహెచ్ చొక్కమ్మ, కడారి విమల, స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

# మరోసారి అవకాశం ఇవ్వండి: 1వ వార్డు బీఆర్ఎస్ అభ్యర్థి మార్గం హనుమండ్లు

- డబ్బు రాజకీయాలకు దూరంగా నిలిచిన నిజాయితీ నాయకుడు

- బీఆర్ఎస్ ఘనవిజయం ఖాయం - ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్

**మెట్‌పల్లి, ఫిబ్రవరి 5, ప్రజా జ్యోతి:**
మెట్‌పల్లి మున్సిపల్ ఎన్నికల్లో 1వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి మార్గం హనుమండ్లు ప్రచారం ప్రజల ఆదరణతో జోరుగా కొనసాగుతోంది. స్వచ్ఛమైన రాజకీయాలు, సేవాభావమే తన అస్త్రంగా ప్రజల ముందుకు వచ్చిన హనుమండ్లుకు వార్డు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది."పొరపాటున కూడా ఎవరి దగ్గర ఒక్క రూపాయి, పైసా కూడా ఆశించని వాడిని" అని ఆయన స్పష్టం చేయడంతో ప్రజల్లో విశ్వాసం మరింత బలపడింది. డబ్బు పంపకాల రాజకీయాలకు తావులేకుండా, నిజాయితీతోనే గెలవాలన్న ఆయన నిబద్ధతను ప్రజలు స్వాగతిస్తున్నారు.ప్రజల విశ్వాసమే బలంఇంటింటి ప్రచారంలో భాగంగా ప్రజల సమస్యలను నేరుగా వింటూ, పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇస్తున్న హనుమండ్లుకు వార్డు వాసులు మద్దతుగా నిలుస్తున్నారు. అభివృద్ధి, పారదర్శకత, అందుబాటు నాయకత్వమే తమ ఎంపిక అని ప్రజలు స్పష్టంగా చెబుతున్నారు.



# జమ్మికుంట మున్సిపల్ బరిలో ఒగ్గు రమేష్

- -28వ వార్డ్ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తా
- -వార్డు సమస్యల అవగాహనతో మీ ముందుకు వస్తున్న
- -మహిళ సంఘ భవన నిర్మాణం కి కృషి చేస్తా
- -ఒక అవకాశం ఇస్తే ఐదేళ్లు సేవకుడిగా ఉంటా





**జమ్మికుంట, ఫిబ్రవరి05 ( ప్రజాజ్యోతి ) :** జమ్మికుంట మున్సిపల్ బరిలో ఒగ్గు రమేష్28వ వార్డు అభివృద్ధే లక్ష్యంగా ప్రజల ముందుకుజమ్మికుంట మున్సిపల్ ఎన్నికల్లో 28వ వార్డు నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఒగ్గు రమేష్ బరిలో నిలిచినట్లు ఆయన ప్రకటించారు. గత 20 సంవత్సరాలుగా ఎంప్లాయిస్ కాలనీలో నివసిస్తూ, స్థానిక ప్రజల సమస్యలను దగ్గర నుంచి చూసి, తెలుసుకుని, పరిష్కార మార్గాలపై స్పష్టమైన అవగాహనతో ఎన్నికల బరిలోకి వచ్చినట్లు తెలిపారు.28వ వార్డు అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్న ఒగ్గు రమేష్, ప్రజలు ఒక అవకాశం ఇస్తే రానున్న ఐదేళ్ల పాటు సేవకుడిగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. తాగునీటి సమస్య, డ్రైనేజీ వ్యవస్థ, అంతర్గత రహదారులు, వీధి దీపాలు, పారిశుధ్యం, చెత్త సేకరణ వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తానన్నారు. ఎంప్లాయిస్ కాలనీతో పాటు వార్డులోని అన్ని కాలనీల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రజలతో నిరంతరం సంప్రదింపులు కొనసాగిస్తూ, వార్డు స్థాయిలో పారదర్శక పాలన అందిస్తానని తెలిపారు. చిన్న సమస్య అయినా ఆలస్యం కాకుండా మున్సిపాలిటీ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం జరిగేలా కృషి చేస్తానన్నారు. రానున్న ఐదేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ పార్టీలకతీతంగా అందేలా నిష్పక్షపథంగా పనిచేస్తానని స్పష్టం చేశారు. సంక్షేమ పథకాల అమలులో వివక్షకు తావు లేకుండా, నిజమైన లబ్ధిదారులకే ప్రయోజనం చేకూరేలా చూడటం తన బాధ్యతగా భావిస్తున్నానన్నారు.. యువతకు ఉపాధి అవకాశాలు, మహిళల సంక్షేమం, వృద్ధులు, వికలాంగులు, నిరుపేదల సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా దృష్టి సారిస్తానని తెలిపారు. ప్రజలే తన బలం, ప్రజలే తన ఆశీర్వాదమని పేర్కొంటూ, 28వ వార్డు ప్రజలు తనను ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. జమ్మికుంట మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఒగ్గు రమేష్‌కు వార్డులోని పలువురు నాయకులు, కార్యకర్తలు మద్దతు తెలుపుతూ ఎన్నికల ప్రచారంలో భాగస్వామ్యం అవుతున్నట్లు తెలిపారు.

# బాండ్ పేపర్‌పై హామీలు

# 26వ వార్డులో చర్చనీయాంశం

**మెట్‌పల్లి, ఫిబ్రవరి 5,ప్రజా జ్యోతి :**మెట్ పల్లి మున్సిపాలిటీ 26వ వార్డులో స్వతంత్ర అభ్యర్థి ఏశమేని గణేష్ బాండ్ పేపర్‌పై ప్రజలకు హామీ ఇవ్వడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. భారత ప్రభుత్వం జారీ చేసిన నాన్-జుడీషియల్ స్టాంప్ పేపర్‌పై రాసి, ప్రజల ముందు అభివృద్ధి హామీలను ప్రకటించారు.వార్డులో మౌలిక వసతులు, పారిశుధ్యం, తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు, పేదల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీల అమలులో విఫలమైతే బాధ్యత వహిస్తానని స్పష్టం చేశారు.రాతపూర్వక హామీలు ఇవ్వడం అభ్యర్థి నిబద్ధతకు నిదర్శనమని వార్డు వాసులు అభిప్రాయపడుతున్నారు.



# మేడారం జాతర వివిఐపి రహదారిని పరిశీలించిన సిఎంఓ ప్రిన్సిపల్ సెక్రెటరీ కె.ఎస్.శ్రీనివాసరాజు



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా తాడ్వాయి మండలం సమ్మక్క సారలమ్మ జాతరకు వివిఐపి వాహనాలువచ్చే రహదారిని, వివిఐపి వాహనాల పార్కింగ్ స్థలాన్ని,మేడారం తాత్కాలిక ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణాన్ని గురువారం చీఫ్ మినిస్టర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ కెఎస్ శ్రీనివాస రాజు,ములుగు జిల్లా కలెక్టర్ దివాకర,జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సిఎంఓప్రిన్సిపల్ సెక్రెటరీ కెఎస్.శ్రీనివాసరాజు అధికారులతో మాట్లాడుతూ జాతర సమయంలో వివిఐపి వాహనాలు వచ్చే మార్గంలో ఎలాంటి సమస్యలు ఉత్పన్నమవుతున్నాయో వాటి నివారణ చర్యలు ఏ విధంగా తీసుకోవాలనే అంశాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. 2026 మేడారం మహా జాతరలో జరిగిన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని 2028 జాతరలో సమస్యలు పునరావృతం కాకుండా పకడ్బందీగా ప్రణాళికల సిద్ధం చేసి ప్రభుత్వానికి అందజేయాలని అధికారులను ఆదేశించారు. 2028లో వచ్చే జాతరలో భక్తులకు మరిన్ని మెరుగైన సౌకర్యాలు కల్పించడంకోసం ప్రభుత్వం ఇప్పటినుంచే ప్రత్యేక ప్రణాళికలను సిద్ధం చేస్తుందని జాతర విజయ వంతం చేయడానికి కృషి చేసిన అధికారులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్అండ్ బి, ఆర్టీసీ,పంచాయతీ రాజ్ అధికారులు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైమరీ, హై స్కూల్, అంగన్వాడీ కేంద్రాలు తనిఖీ చేసిన ఎంపీడీవో



**ఖానాపూర్/ఫిబ్రవరి: 5(ప్రజా జ్యోతి) :** ఖానాపురం మండలం మనుబోతుల గడ్డ ప్రైమరీ, హైస్కూల్, అంగన్వాడి కేంద్రాలను గురువారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి వనపర్తి అద్వైత ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంగన్వాడీ కేంద్రాలలో నీటి సరఫరా సరిగా లేకపోవడం, విద్యార్థులు, గర్భిణీలకు గుడ్లను అందించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్నం భోజనం నాణ్యతను పరిశీలించారు. హై స్కూల్ విద్యార్థులకు నాణ్యమైన భోజనం, విద్యను అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు.

# సీఎం కప్ గ్రామీణ ప్రతిభకు గ్లోబల్ వేదిక జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 05 (ప్రజాజ్యోతి) :** విద్యార్థులు, యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు ప్రభుత్వం సీఎం కప్ పోటీలను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. సీఎం కప్ లో భాగం గా జడ్పీహెచ్ఎస్ ఘనపూర్ లో ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలను గురువారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు, యువత చదువుతోపాటు క్రీడలలో రాణించాలనే ఉద్దేశం తోనే గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిల్లో సీఎం కప్ పోటీలను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. క్రీడల పట్ల మక్కువ పెంచుకోవాలని, క్రీడల్లో గెలుపు, ఓటములు సహజమని క్రీడలతో శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. మంచి ఆహారాన్ని తీసుకుంటూ ఫిజికల్ గా ఫిట్ గా ఉండాలని విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలన్నారు. ప్రతీ ఆటకి సంబంధించి ఒక టెక్నిక్ ఉంటుందని, దాన్ని గ్రహించి ఫోకస్ పెడితే క్రీడల్లో రాణించవచ్చన్నారు. ఔత్సాహిక క్రీడాకారులు సీఎం కప్ ద్వారా తమ క్రీడా ప్రతిభను ప్రదర్శించుకునే గొప్ప అవకాశాన్ని ప్రభుత్వం కల్పిస్తుందని, యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని జిల్లా ఖ్యాతిని రాష్ట్ర, జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో ఇనుమడింపజేయాలని కోరారు. క్రీడల్లో రాణిస్తే స్పోర్ట్స్ కోట ద్వారా ఉన్నతమైన ప్రభుత్వ ఉద్యోగాలలో సెటిల్ అయ్యే అవకాశాలు ఉంటాయన్నారు. సీఎం కప్ లో భాగంగా నిర్వహించే కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, అథ్లెటిక్స్, చెస్ తదితర పోటీల్లో గెలిచిన క్రీడాకారులు జిల్లా స్థాయిల్లో జరిగే పోటీల్లో తమ ప్రతిభని చూపనున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకన్న, తహసీల్దార్, ఎంపీడీఓ, మండల విద్య శాఖ అధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, నియోజకవర్గ స్థాయిలోని అన్ని పాఠశాలల పి.ఈ.టి లు పాల్గొన్నారు.

# దుప్పి నీ ఢీ కొట్టి వెళ్లిపోయిన ఇసుక లారీ

**బాటసారులు చిరుత రంజిత్**

**దుప్పికి సపర్యలు చేశారు.**

**గాయపడిన దుప్పినీ కాపాడిన ఎంఈఓ శ్రీనివాస్**



**ఏటూర్ నాగారం ఫిబ్రవరి 05 ప్రజా జ్యోతి :**కమలాపురం – ఏటూరు నాగారం మధ్యలో గల జీడివాగు వద్ద దుప్పి నీ గుర్తుతెలియని ఇసుక లారీ గుద్ది వెళ్లిపోయింది.,వరంగల్ నుండి కమలాపురానికి వస్తున్న యువకుడు చిరుత రంజిత్ కొందరు బాటసారులు దుప్పికి సపర్యలు చేశారు. గాయపడిన దుప్పినీ మంగపేట మండలం ఎంఈఓ శ్రీనివాస్ స్థానిక రామన్నగూడెం గ్రామస్తుడు సృజన్ తమ ద్విచక్ర వాహనంపై తీసుకుని వచ్చి పశు వైద్యాధికారితో ప్రథమ చికిత్స అందించి అటవీ శాఖ అధికారులకు అప్పగించారు. వీరి సేవలను పలువురు అభినందించారు.

# డిఎన్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ పంపిణి




**వాజేడు, ఫిబ్రవరి 05, (ప్రజాజ్యోతి):** డిఎన్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూపొందించిన డిఎన్ఆర్ విజయ పదం పదవ తరగతి స్టడీ మెటీరియల్ ను ములుగు జిల్లా వాజేడు మండలంలోని వాజేడు నాగారం, ధర్మవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పుస్తకాలను గురువారం ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి తేజవత్ వెంకటేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు దేశానికి తరగని నిధి అని, భవిష్యత్తును తీర్చిదిద్దడమే మన ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. విద్యాదానం మహాదానం అనే సంకల్పంతో గత 17 సంవత్సరాలుగా ములుగు జిల్లాలో గుణాత్మక విద్యాభివృద్ధి కోసం డిఎన్ఆర్ ట్రస్ట్ నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. రాష్ట్రంలోని విషయ నిపుణులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే రూపొందించబడిన ఈ స్టడీ మెటీరియల్ పదవ తరగతి విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణతతోపాటు అత్యుత్తమ మార్కులు సాధించేలా ప్రత్యేకంగా రూపకల్పన చేయబడిందని, అన్ని సబ్జెక్ట్ లను కవర్ చేస్తూ పబ్లిక్ పరీక్షల నమూనాకు అనుగుణంగా స్వీయ అభ్యాసానికి అనుగుణంగా ఈ స్టడీ మెటీరియల్ రూపొందించినట్లు తెలిపారు. డిఎన్ఆర్ విజయ పదం స్టడీ మెటీరియల్ ను జిల్లా విద్యాశాఖ అమలు చేస్తున్న ప్రత్యేక కార్యాచరణకు అనుసంధానం చేసుకొని క్రమ పద్ధతిలో పరీక్షలకు సన్నద్ధం కావాలని విద్యార్థులకు సూచించారు. మారుమూల గిరిజన ఏజెన్సీ ప్రాంతంలో డిఎన్ఆర్ ట్రస్ట్ అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వాజేడు నాగారం జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు సోయం ఆనందరావు, ఉపాధ్యాయులు సునావత్ శ్రీకాంత్, బొగ్గం కుమార్ బాబు, కంచు ప్రభాకర్, వశ్య, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల్లో రాణించిన బాల బాలికలకు సీఎం కప్ బహుమతులు




**తరిగొప్పుల, ఫిబ్రవరి 5 ప్రజాజ్యోతి:** మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో సీఎం కప్ సందర్భంగా నిర్వహించిన కోకో, కబడ్డీ, వాలీబాల్, చెస్, కరాటే పోటీలలో ప్రతిభ కనబరిచిన బాలుర, బాలికల విభాగం క్రీడాకారులకు బుధవారం బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో లావణ్య మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్ క్రీడా పోటీలను ప్రారంభించిందని తెలిపారు. క్రీడల ద్వారా యువత శారీరకంగా, మానసికంగా దృఢంగా మారడంతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని పేర్కొన్నారు. మండల స్థాయిలో ప్రతిభ చూపిన క్రీడాకారులు భవిష్యత్తులో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో కూడా సత్తా చాటాలని ఆకాంక్షించారు. చదువుతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యం ఇవ్వాలని యువతకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ రామారావు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయ, ఏఎస్ఐ సంజీవరావు, గ్రామ కార్యదర్శి భాగ్యలక్ష్మి, వ్యాయామ ఉపాధ్యాయులు సుమలత, శైలజ, కరాటే శిక్షకులు విక్రాంత్ తదితరులు పాల్గొన్నారు.